విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 17, మే 2025.   4 పేజీలు



ఓటరు నమోదు ప్రక్రియను సద్వినియోగం చేసుకోండి

- ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వై.ఓ నందన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు:ఎన్నికల సంఘం సూచనల మేరకు నగర నియోజకవర్గం117 పరిధిలో ఓటర్ నమోదునిరంతర ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గం ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వై.ఓ నందన్ తెలిపారు.కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించి వివిధ అంశాలపై తగిన చర్యలు తీసుకోవడానికి సమావేశం నిర్వహించినట్లు తెలియజేశారు.నూతన ఓటర్ల నమోదు కోసం నియోజకవర్గ పరిధిలోని డిగ్రీ స్థాయి కళాశాలల్లో ఓటరుగా అర్హులైన విద్యార్థులందరికీ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎస్ఎస్ ఆర్2025కి సంబంధించి పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై పరిష్కారం అందించామని తెలిపారు. పోలింగ్ స్టేషన్లలో 800 నుండి 1200 మంది ఓటర్లు ఉండేలా, ప్రతి ఓటరు వారి నివాసానికి 2 కిమీలోపు ఉండేలా పోలింగ్ స్టేషన్లుఏర్పాటుచేయబడతాయని ఈ.ఆర్.ఓ వివరించారు.ఓటరు జాబితాలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే క్రమంలో ఉండేలా చూడాలని, గత ఎన్నికలలో చట్టాల ఉల్లంఘనకు పాల్పడిన వారికి పార్టీల బూత్ ఇన్చార్జిలుగా లేదా ఇతర సిబ్బందిగా అవకాశము కల్పించకుండా చూడాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు.నియోజకవర్గంలో రాజకీయాల ద్వారా నియమించబడిన బిఎల్ఎలు తమ సంబంధిత బిఎల్ఓలకు అందుబాటులో ఉండాలని, సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు సంబంధిత పోలింగ్ స్టేషన్‌ల జాబితాలలో సహాయం అందించాలని సూచించారు. అలాగే నియోజకవర్గంలోని బీ.ఎల్.వోలందరికీ శిక్షణా సమావేశాలు నిర్వహించనున్నామని ఓటరు నమోదు నిరంతర ప్రక్రియను సద్వినియోగం చేసుకోండి, రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,117- నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గ అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ షఫీ మాలిక్, నెల్లూరు అర్బన్ ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఆనంద్ రావు, నెల్లూరు నగర పాలక సంస్థ ఎన్నికల విభాగం సూపర్ ఇంటెండెంట్ పద్మావతి,చక్రపాణి పాల్గొన్నారు.

చిన్నయ్య వేధింపులు భరించలేక హత్య:ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:నెల్లూరు నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన గొల్లపల్లి చిన్నయ్య హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు, మర్రిపాడు మండలానికి చెందిన తిమ్మాయపాలెం గ్రామస్తుడు సరస్వతి వెంకటేశ్వర్లు టీచరుగా ఉద్యోగం చేస్తున్నాడు. మృతుడు గొల్లపల్లి చిన్నయ్య ప్రభుత్వ ఉద్యోగులకు బ్యాంక్‌లో లోన్లు ఇప్పిస్తూ కమిషన్లు తీసుకుంటూ ఉండే వాడు. ఇదే క్రమంలో లోన్లు తీసుకున్న వారి నగదును తన సొంత ఫైనాన్స్‌కు మళ్లిస్తూ అనేక మందిని ఇబ్బంది పెడుతూ ఉండే వాడని ఇదే క్రమంలో వెంకటేశ్వర్లుకు కూడా 67 లక్షలు లోన్ ఇప్పించి అందులో 10 లక్షలు కమిషన్ తీసుకుని మళ్ళీ వ్యాపారం చేద్దాం అని మోసం చేస్తూ పలురకాలుగా వేదిన్నట్టు తీసుకున్న లోన్ సరిగా కట్టలేక గొల్లపల్లి చిన్నయ్య వేధింపులు భరించలేక వెంకటేశ్వర్లు ఎలాగైనా చిన్నయ్యను చంపాలని నిర్ణయించుకుని హత్యకు ఒక రోజు ముందు నుండి వేదయపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకట్ రెడ్డి నగర్ లో చిన్నయ్య నిర్వహిస్తున్న ఫైనాన్స్ ఆఫీసు లోనే ఉంటూ 6వ తేదీ అర్ధరాత్రి దాటాక గొల్లపల్లి చిన్నయ్యను డంబిల్స్ తో తల పై మోది, సోఫా దిండుతో ఊపిరి ఆడకుండా చేసి హత్య చేసినట్టు హత్యపై మృతుని సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వేదయపాలెం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి ఎటువంటి సాక్షాలు లేని కేసులో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడిని పడారుపల్లి ప్రాంతం వద్ద అదుపులోకి తీసుకొని మీడియా ముందు ప్రవేశపెట్టినట్టు జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ మీడియాకు తెలియజేశారు.ఈ కేసు చేదనలో ప్రతిభ చూపినరోశయ్య,సీతారామయ్య,శ్రీనివాస రావు,మరికొంత మంది సిబ్బందికి రివార్డులు అందచేశారు.

లోపలి పేజీలలో....

క్యాడర్‌కు పార్టీలో తగిన ప్రాధాన్యత ఏది...? ....2లో

పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్‌లు: కాకర్ల .....4లో

నేడు"బీట్ ద హీట్" కార్యక్రమం :కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ మూడో శనివారం నిర్వహిస్తున్న బీట్ ద హీట్ కార్యక్రమంపై ప్రజలకు ముమ్మరంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బీట్ ద హీట్ కార్యక్రమం నిర్వహణపై కలెక్టర్ ఆనంద్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం ప్రత్యేక థీమ్‌తో నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఈ వారం బీట్ ద హీట్ థీమ్‌తో కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ మేరకు అన్నిశాఖల అధికారులు వేసవిలో ప్రజలకు ఉపశమనం కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని, ఎండ వేడిమి నుంచి సురక్షితంగా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలోని కార్పొరేషన్,మున్సిపాలిటీ ల పరిధిలో ఖాళీగా వున్న స్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలని ,6 నెలలపాటు సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. రైల్వేగేట్ల వద్ద షేడ్స్ ఏర్పాటుచేస్తున్నట్లు, నగర కమిషనర్ నందన్ కలెక్టర్‌కు తెలిపారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని భవనాలపైన రూఫ్ టాప్ గార్డెన్ ఏర్పాటు చేసుకునేలా మెప్మా గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించాలని మెప్మా పిడికి సూచించారు. వృద్ధులు, పిల్లలు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులకు వైద్యశిబిరాలు ఏర్పాటుచేయడం, ప్రథమ చికిత్స కేంద్రాలు, వడదెబ్బ బారినపడివారి కోసం హెల్త్‌క్యాంపులు నిర్వహించాలని డిఎంఅండ్‌హెచ్‌వోకు సూచించారు. ప్రముఖ రద్దీ కూడళ్లలో నీడ సౌకర్యం కోసం షెడ్స్ ఏర్పాటుచేసుకోవాలని, బిల్డింగ్‌లపై చల్లదానికి కూల్ వైట్ పెయింటింగ్ చేసుకోవాలని, చలివేంద్రాల ఏర్పాటు చేయాలని, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటుచేయడం, మొక్కలు నాటడం వంటి ఉష్ణోగ్రతను తగ్గించే కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అన్ని పంచాయతీలలో పక్షులు, పశువుల కోసం నీటితొట్టెలు, నీటి పాత్రల్లో నీళ్లు నింపి అందుబాటులో వుంచాలన్నారు.ఈ కార్యక్రమాల్లో ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధసంస్థలు భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఖాళీ స్థలాలకు నోటీసులు ఇచ్చి

పన్నులు వసూలు చేయండి: కమిషనర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ఖాళీ స్థలాలను గుర్తించాలని, వాటి యజమానులకు నోటీసులను జారీ చేసి, పన్నులను వసూలు చేయాల్సిందిగా కమీషనర్ వై.ఓ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 9 వ డివిజన్ నజీర్ తోట, కుసుమ హరిజనవాడ, ఎఫ్సి ఐకాలనీతదితర ప్రాంతాలలో కమిషనర్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత పనులను, సిల్ట్ ఎత్తివేత కార్యక్రమాలను కమిషనర్ పర్యవేక్షించారు. మేజర్, మెయిన్ డ్రైన్ కాలువల సిల్ట్ తొలగింపు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున అన్ని డివిజన్లలో చేపడుతున్నామని, డ్రైను కాలువల్లో పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగింపుతో మురుగునీటి ప్రవాహం సాఫీగా జరిగి దోమల ఎదుగుదలకు ఆస్కారం లేకుండా పోతుందని కమిషనర్ తెలిపారు. డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలలోని భవనాలను కమిషనర్ కొలతలు వేయించి, అసెస్మెంట్, ఇంటి పన్ను డిమాండ్ లను తనిఖీ చేశారు. తనిఖీలలో భవన నిర్మాణ కొలతలకు, ఇంటి పన్ను డిమాండ్ కు మధ్య స్పష్టమైన వ్యత్యాసం ఉండటంతో సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నిర్దేశించిన మేరకే భవనాల నిర్మాణాలను చేపట్టాలని, అక్రమ నిర్మాణాలు, అనధికార కట్టడాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించి వేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళికవిభాగం,రెవెన్యూ విభాగంఅధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు మండలంలో పలుకూరు గ్రామ పరిధిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నార్ని రోశయ్య ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ప్రకృతి వ్యవసాయ మండల అధికారి ధనమ్మ మాట్లాడుతూ పిఎండిఎస్ 25 రకాల విత్తనాలను భూమిలో వేసుకోవడం వల్ల భూసారం పెరిగి ప్రధాన పంటకు మంచి సారవంతమైన శక్తిని ఇస్తుందని తెలియపరిచారు శనగ పంటలు ఎండు తెగులు నివారించడానికి వాటి పద్ధతులను తెలిపారు పొగాకు పంటలు మల్లి నివారించడానికి వాటి నివారణ పద్ధతులు తెలిపారు డి ఎం ఎం టి మాధవరావు మాట్లాడుతూ ఏటీఎం మోడల్స్ గురించి తెలియజేశారు ఎన్ పి ఎం షాప్స్ ఇన్పుట్సు కషాయం గురించి తెలియజేశారు గ్రామ రైతులు మహిళా రైతులు లెవెల్ ఐ సి ఆర్ పి లు హెల్త్ న్యూట్రిషన్ ఐ సి ఆర్ పి లు పాల్గొని ర్యాలీ నిర్వహించారు

టిడిపి మండల అధ్యక్షునిగా ఏటూరు

విశాలాంధ్ర-విడవలూరు: విడవలూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా వావిళ్ళ గ్రామానికి చెందిన ఏటూరు శ్రీహరి రెడ్డి నీ మిత్రులైనారు ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆయనను అభినందించారు శ్రీహరి రెడ్డి మొదటి నుండి టిడిపి నాయకునిగా 2014 నుండి 2019 వరకు వావిళ్ళ ఎంపీటీసీ సభ్యునిగా పనిచేశారు ప్రస్తుతం ఆయన సతీమణి రాజేశ్వరి వావిళ్ళ సర్పంచిగా పనిచేస్తున్నారు. స్నేహ రెడ్డికి మండలంలో మంచి వ్యక్తిని గుర్తింపు ఉంది ఈ సందర్భంగా ఆయన వావిళ్లలో నీ స్వగృహంలో మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు నామీద నమ్మకం ఉంచి ఈ పదవి కట్ట పెట్టిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి జిల్లా పార్టీ అధ్యక్షుని అజీజ్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు

రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం

పడిగాపులు కాస్తున్న రేషన్ లబ్ధిదారులు

విశాలాంధ్ర-వరికుంటపాడు: మండలంలోని తూర్పు బోయమడుగుల గ్రామంలో 16వ తేదీ దాటిన రేషన్ బియ్యం పంపిణీ చేయకపోవడంతో లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే లబ్ధిదారులు సంచులు పట్టుకొని క్యూ లైన్ లో రేషన్ కొరకు ఎదురు చూశారు. ఎట్టకేలకు కొందరికి రేషన్ పంపిణీ చేసి మరికొందరికి రేషన్ పంపిణీ చేయకపోవడంతో లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల తాసిల్దార్ జోక్యం చేసుకొని లబ్ధిదారులకు రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు

కిషోరి వికాసం సెషన్ కార్యక్రమం

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు, మండలంలోని మోపాడు గ్రామంలో కిషోరి వికాసం సెషన్ 5 మోపాడు అంగన్వాడీ సెంటర్ లో సమావేశం శుక్రవారం జరిగింది. ఐసిడిఎస్ ప్రభావతి, వరల్డ్ విజన్ మేనేజర్ , మోపాడు గ్రామ మహిళా పోలీస్ ఏ.శ్రీలత, అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు. బాలికల అభివృద్ధి ఆరోగ్యం విద్య తదితర అంశాల పై చర్చించారు.చైల్డ్ మ్యారేజ్ గురించి బాలికలకు వివరించారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదం తో బాలికలకు రక్తహీనత బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి సూపర్వైజర్ ప్రభావతి వివరించారు. కిశోర బాలికలు మరియు వారి తల్లిదండ్రులు తెలుసుకొనిపాటించవలసిందిగా మహిళా పోలీస్ తెలియజేశారు.

క్యాడర్‌కు పార్టీలో తగిన ప్రాధాన్యత ఏది...?

విశాలాంధ్ర -మనుబోలు: పల్లె రాజకీయాల్లో పార్టీ క్యాడర్ అనేక సమస్యలు ఎదుర్కొంటుంది వారికి తగిన ప్రాధాన్యత ఏది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తుంది.రాజకీయ పార్టీల ఆధారస్తంభాలుగా పని చేస్తూ,గ్రామ స్థాయిలో పార్టీ బలాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారు. అయితే, వైఎస్ఆర్‌సీపీ మరియు టీడీపీ ప్రభుత్వాలలో క్యాడర్ ఎదుర్కొంటున్న సమస్యలు వారి పనితీరును, మనోబలాన్ని దెబ్బతీస్తున్నాయి.ఈ వ్యాసంలో ఈ రెండు ప్రభుత్వాల కింద గ్రామీణ క్యాడర్ ఎదుర్కొంటున్న ఇబ్బందులను,వాటి పరిష్కార అవకాశాలను విశ్లేషిద్దాం.

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో క్యాడర్ సమస్యలు

వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో గ్రామ స్థాయిలో నాయకుల మధ్య తీవ్రమైన పోటీ కనిపిస్తుంది. గ్రామంలో ఒక ఏకాభిప్రాయ నాయకుడు లేకపోవడం వల్ల,ఎమ్మెల్యే మాత్రమే ప్రధాన నాయకుడిగా వ్యవహరిస్తున్నారు.ఈ పరిస్థితి క్యాడర్ మధ్య అంతర్గత కలహాలకు దారితీస్తోంది. గ్రామ నాయకులంతా తమ ఆధిపత్యం కోసం పోటీపడుతూ, ఒకరిపై ఒకరు వ్యతిరేకంగా పనిచేస్తున్నారు.దీని వల్ల పార్టీ ఐక్యత బలహీనపడుతోంది, క్యాడర్ సభ్యులు తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించలేకపోతున్నారు.ఎమ్మెల్యే ఒక్కరే నాయకత్వం వహిస్తుండటంతో, గ్రామ స్థాయిలో క్యాడర్‌కు స్వతంత్ర్యం లేక, వారి సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటున్నాయి.టీడీపీ ప్రభుత్వంలో క్యాడర్ ఇబ్బందులు టీడీపీ ప్రభుత్వంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది.ఇక్కడ మండల నాయకుడు ఏకాధిపత్య శక్తులతో వ్యవహరిస్తాడు మరియు నీడ ఎమ్మెల్యేలా పనిచేస్తాడు.అతను గ్రామ స్థాయి నిర్ణయాలలో గణనీయమైన ప్రభావం చూపిస్తాడు, కానీ పార్టీ విపక్షంలో ఉన్న సమయంలో క్యాడర్‌కు ఎటువంటి మద్దతు ఇవ్వడం లేదు.దీని వల్ల క్యాడర్ సభ్యులు గ్రామ స్థాయి నిర్ణయాలలో తమ ప్రభావాన్ని చూపలేక, నిస్సహాయంగా మిగిలిపోతున్నారు. అంతేకాక, మండల నాయకులు గ్రామానికి ఎటువంటి సేవ చేయని వ్యక్తులను పరోక్షంగా ప్రోత్సహిస్తు న్నారు.ఇది క్యాడర్‌లో నిరాశను, అసంతృప్తిని పెంచుతోంది,వారి కృషి వృథాగా మారుతోంది. పార్టీ అధ్యక్షుల హామీలు మరియు వాస్తవాలు. రాజకీయ పార్టీల అధ్యక్షులు తమ పార్టీ విపక్షంలో ఉన్నప్పుడు, "అధికారంలోకి వచ్చాక ఈ వ్యవస్థను మారుస్తాం, క్యాడర్ సేవలను గుర్తిస్తాం" అని హామీలిస్తారు. అయితే, అధికారంలోకి వచ్చాక ఈ హామీలు నీటిబుడగలవుతాయి. ఉదాహరణకు,టీడీపీ విపక్షంలో ఉన్నప్పుడు, ఎమ్మెల్యేలు వైఎస్ఆర్‌సీపీలోకి దూకినప్పుడు, "తదుపరి ఎన్నికల్లో ఎంపీటీసీ సెగ్మెంట్ లేదా గ్రామాన్ని స్వతంత్ర యూనిట్‌గా పరిగణిస్తాం"అని చెప్పారు. ఇది క్యాడర్ కార్యకర్తలకు, ముఖ్యంగా గ్రామ స్థాయిలో కష్టపడే వారికి, మండల నాయకులకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రయోజనం చేకూర్చేది. అదే విధంగా, ప్రస్తుతం వైఎస్ఆర్‌సీపీ విపక్షంలో ఉండి, "అధికారంలోకి వస్తే, గ్రామంలో కష్టపడిన ఒక నాయకుడికి అధికారం ఇస్తాం" అని చెబుతోంది. కానీ, ఈ హామీలు చరిత్ర పునరావృత్తం కాకుండా ఉంటాయని హామీ ఏమీ లేదు జాతీయ పార్టీల పాత్ర తులనాత్మకంగా చూస్తే, జాతీయ పార్టీలు గ్రామ స్థాయి రాజకీయ నాయకులను ప్రోత్సహించడంలో మరింత సమర్థవంతంగా ఉన్నాయి. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రస్తుత బీజేపీ వరకు,ఈ పార్టీలు గ్రామ నాయకులకు అవకాశాలు కల్పించడంలో విజయవంతమయ్యాయి.జాతీయ పార్టీలు స్థానిక నాయకులకు స్వతంత్ర్యం, గుర్తింపు ఇవ్వడంలో మెరుగ్గా వ్యవహరిస్తాయి, దీనివల్ల గ్రామ నాయకులు తమ రాజకీయ ఉత్సాహాన్ని కొనసాగించగలుగుతారుకోసమెరుపు: రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంలో, గ్రామ స్థాయి రాజకీయ నాయకులు రాజకీయాలలో అత్యంత అంతరించిపోతున్న జాతిగా మారుతున్నారు. వారిని రక్షించి,మంచి అవకాశాలు కల్పించడం ద్వారా ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడాలి. గ్రామీణ క్యాడర్ బలోపేతం కావాలంటే, పార్టీలు వారి సమస్యలను గుర్తించి, హామీలను నిజం చేయాలి. వైఎస్ఆర్‌సీపీలో గ్రామ స్థాయిలో సమన్వయ నాయకత్వాన్ని పెంపొందించ చడం, టీడీపీలో మండల నాయకుల ఏకపక్ష నిర్ణయాలను తగ్గించి క్యాడర్‌కు మద్దతు ఇవ్వడం అవసరం. క్యాడర్‌కు మరింత అధికారం,గౌరవం ఇస్తేనే వారు గ్రామ స్థాయిలో సమర్థవంతంగా పనిచేసి,పార్టీ బలాన్ని పెంచగలరు. ఈ సవాళ్లను అధిగమించకపోతే, గ్రామీణ రాజకీయాలలో క్యాడర్ పాత్ర క్రమంగా క్షీణించే ప్రమాదం ఉంది.

శారీరక వికలాంగుల ఉద్యోగ సంక్షేమ సంఘం సమావేశం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: జిల్లా శారీరక వికలాంగుల ఉద్యోగ సంక్షేమ సంఘంసమావేశం నెల్లూరులో శుక్రవారం జరిగింది ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. పి. నరసింహులు మాట్లాడుతూ దివ్యాంగుల చట్టం - 2016 అమలు చేయకుండా ఉపాధ్యాయుల బదిలీల చట్టం- 2025 తీసుకురావడం దివ్యాంగు ఉపాధ్యాయులకు మానసిక మనోవేదన గురి చేయడమే కాకుండా కంటిమీద కునుకు లేకుండా చేయడం తప్ప మరొకటి కాదు, వికలాంగుల చట్టం - 2016 ప్రకారం అన్ని కేటగిరీలలో 40 % శాతంను బెంచ్ మార్కుగా నిర్ణయించి ప్రిఫరెన్షియల్ కేటగిరీలో ఉన్న ఉపాధ్యాయులను పర్సంటేజ్ ప్రకారం ఆప్షన్స్ పెట్టుకునే సందర్భంలో 40% మరియు 50 శాతం అనే అంక్షలు పెట్టడం దివ్యాంగ ఉపాధ్యాయులైన మమ్మల్ని కించపరచడంచిన్నచూపు చూడడం మనోవేదనకు గురి చేయడం తప్ప మరొకటి కాదు. తోటి సకలాంగ ఉపాధ్యాయులతో పోటీపడి పిల్లలకు విద్యను అందించడంలో మేము ఏమాత్రం తీసుపోము. బదిలీలకు సంబంధించి హైకోర్టులో కేసు ఉన్నందువల్ల కోర్టు తుది తీర్పుకు లోబడి ఉపాధ్యాయులు బదిలీలు చేయాలని డిమాండ్ చేశారు. ఆప్షన్స్ పెట్టుకునే క్రమంలో ప్రతి పాఠశాలలోని ప్రతి ఖాళీలో ఉన్న ప్రతి పోస్టును ఆప్షన్స్ పెట్టుకునే అవకాశందివ్యాంగఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని కోరారు. అలా అవకాశం కల్పించని పక్షంలో ప్రిఫరెన్షియల్ కేటగిరి అనే అవకాశం మాకు కల్పించి వృధా అవుతుంది కావున 40% బెంచ్ మార్కుతో ఉన్న ప్రతి ఉపాధ్యాయుడికి అన్ని ఆప్షన్స్ పెట్టుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు అలా లేని పక్షంలో ప్రిఫరెన్షియల్ క్యాటగిరికీ అర్థమే లేదు. సోదర మాతృ సంఘాలు కూడా ఈ విషయంలో మా మనోవేదన అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. నాగమణి వర్కింగ్ ప్రెసిడెంట్ పెంచలయ్య అసోసియేట్ ప్రెసిడెంట్ రియాజ్ ట్రెజర్ ఏ. హరిబాబు, అదనపు కార్యదర్శి మృదులా ,మురళి తదితరులు పాల్గొన్నారు.

కులధృవీకరణ పత్రాల్లో

"ఓసీ వైశ్య" ని ఆర్యవైశ్యగా మార్చాలి



విశాలాంధ్ర-కావలి: గవర్నమెంటు వారు విధివిధానాల ప్రకారం రాష్ట్రంలో ఇంతకు ముందు జరిగిన సర్వేలు/ కులగణనలను బట్టి ఉన్న ఆర్య వైశ్యులను వైశ్య/ శెట్టి/గుప్త/కోమటి/లాగా వివిధ వర్గాల వారుగా విభజించి చూపడం వలన రాష్ట్రంలో గవర్నమెంటు వారునిర్వహించే ఆన్ లైన్ వెబ్ సైట్ లలో,యాప్లలో కూడా ఆర్య, వైశ్యులను వివిధవర్గాలుగా చూపించారు. ముఖ్యంగా మండల రెవెన్యూ అధికారులుఇచ్చే కులధృవీకరణ పత్రాలలో కూడా"ఒ.సి. వైశ్య" అని మాత్రమేవస్తుంది.అందువలన ఆర్యవైశ్య వర్గాలవారు ఒకవిధమైన తికమకకుగురి అగుచున్నారు. కావున గవర్నమెంటు వారి ప్రస్తుత జనాభా లెక్కలప్రకారం ఉన్నవారిని, భవిష్యత్తులో జరగబోయే"కుల గణన" విషయంలోగానియాప్లలో గాని, ఆన్ లైన్ సైట్లలోగాని ఒకే వర్గంగా అదీ"ఆర్య వైశ్య" అనేవిధంగానే ఉండేటట్లు చూడవల సినదిగా కోరు తూ ముఖ్య మంత్రి చంద్ర బాబుకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్, మిత్ర బృందం విన్నవించు కున్నారు..ఈ కార్యక్రమంలో కర్నూల్ అర్బన్ డెవలప్ మెంట్ ఆథారిటి ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కావలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్, డా.పొదర్తి నాగరాజు, పల్లెపోతుల వెంకటేశ్వర్లు, పలువురు ముఖ్యమంత్రి ని కలిసి వినతిపత్రం అందించారు.

డాక్యుమెంట్ దారిపోయినది

నా పేరు శీలం సురేష్ రాజా. నేను 10-05-2025న జిరాక్స్ కోసం వెళ్లి వస్తుండగా 3018/2010 అనే నా ఇంటి లింకు ఒరిజినల్ డాక్యుమెంట్‌ను పోగొట్టుకున్నాను. ఎవరికైనా నా ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్ దొరికితే దయచేసి 8686858557 అనే నా సెల్ నెంబర్‌కు తెలియజేయగలరు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలో శనివారం రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2గంటలకు వరకు ఆదురుపల్లి 132 సబ్ స్టేషన్ నందు ఎలక్ట్రికల్ వర్క్ లు కారణంగా విద్యుత్తు సరఫరా నిలిపి వేయబడునుతున్నట్లు, దీనికి విద్యుత్ వినియోగదారులు మండల ప్రజలు సహకరించాలని, కలువాయి విద్యుత్ ఇన్చార్జి ఏఈ జయకుమార్ తెలిపారు.

నేడు ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూ

విశాలాంధ్ర-ఉదయగిరి: మండలంలో ఎస్సీ కార్పొరేషన్ లో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోని స్త్రీ శక్తి భవనంలో ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో అప్పాజీ శుక్రవారం ఓ ప్రకటనలు తెలిపారు ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, కుల ధ్రువీకరణ పత్రం సంబంధిత పత్రాలను తప్పనిసరిగా వెంట తీసుకొని రావాలని ఆయన కోరారు.

చెత్త తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలి: డిఎల్పివో

విశాలాంధ్ర -కలువాయి: కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం రోజు,ఆత్మకూరు డివిజనల్ పంచాయతీ అధికారి షేక్ నయీం హాసన్ తాజ్,కలువాయి మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ మీటింగ్ చేయడం జరిగింది, ఈ రివ్యూ మీటింగ్ నందు అన్ని చెత్త సంపద తయారీ షెడ్లు పూర్తిస్థాయిలో వర్కింగ్‌లోకి తీసుకుని రావాలని, ఈ నెల మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్రకి సంబంధించి బీట్ ది హిట్ థీమ్ లో భాగంగా చేయవలసిన పనుల గురించి, ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించే కార్యక్రమం పై కలువాయి మండల ప్రాజెక్ట్ గ్రామ పంచాయతీ లు అయిన 6 గ్రామ పంచాయతీల యందు గల చెత్త సేకరణ కి సంబంధించి పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు జారీ చేయడం జరిగినట్లు, ట్రాన్సఫర్‌లో రిలీవ్ అయిన పంచాయతి కార్యదర్శులు ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శిలకు రికార్డు తీసుకోవాలని సూచించారు. అనంతరం కుల్లూరు గ్రామపంచాయతీ నందు గల సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ ను సందర్శించారు, షెడ్ నందు , మౌలిక వసతులు పరిశీలించి తడి చెత్త, పేడ సేకరించి వర్మీ తయారు చేయవలసిందిగా ఆదేశించారు. అనంతరం కలువాయి గ్రామ పంచాయతీ నందు కాల్ కి సంబంధించి గ్రామ పంచాయతీ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది, వీరి వెంట డిప్యూటీ ఎంపిడిఓ జి. వి రమేష్ బాబు, కలువాయి పంచాయతీ కార్యదర్శి యన్.సుధాకర్, పంచాయతీ కార్యదర్శులు,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర-ఉదయగిరి: జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య సిబ్బందితో కలిసి వైద్యాధికారిణి డాక్టర్ శివ కల్పన శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక పిహెచ్.సి నుంచి మొదలైన ర్యాలీ పంచాయతీ బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది ఈ .మూడు పద్ధతులు పాటించండి -డెంగ్యూను ఓడించండి పరిశీలించండి, శుభ్రం చేయండి, మూతలు పెట్టండి అనే నినాదాలతో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ శివకల్పన మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే, దోమలు పుట్టకుండా- కుట్టకుండా చర్యలు తీసుకోవాలని, దోమ కాటు నుంచి రక్షణకు దోమతెరలు వాడాలని తెలిపారు పరిశుభ్రవాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉదయగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్.జి.నౌషద్ బాబు, ఆరోగ్య విద్యాధికారి కలసపాటి వెంకటసుబ్బయ్య, సి.హెచ్.ఓ శివకుమారి, పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, చెన్నయ్య,అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- కలువాయి: కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు చలివేంద్ర ప్రారంభించిరు మండల పరిషత్ పరిపాలన అధికారి టీవీ శివకుమార్ వేసవి కాలం కారణంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కలువాయి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణములో చలివేంద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినట్లు ఈ సందర్భంగా ఏవో టీవీ శివకుమార్ మాట్లాడుతూ కార్యాలయాన్ని సందర్శించి ప్రజలు మరియు వివిధ ప్రాంతాల నుండి సంచరించే ప్రజలు వారి వేసవి దాహన్ని తీర్చేందుకు, ప్రారంభించడం జరిగినదని తెలియజేశారు. ఈ చలివేంద్రం ను మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మరియు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి అనుమతితో ప్రారంభించామని తెలియజేశారు ఈ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో జీవి రమేష్ బాబు, మండల ప్రజా పరిషత్ సీనియర్ సహాయకులు మలిశెట్టి రమేష్ బాబు, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ పార్లపల్లి సునీల్, ఎం సి ఓ,జి వినయ్ పంచాయతీ మరియు సచివాలయ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కిశోరి వికాసం సమ్మర్ క్యాంపు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అత్తింటివారి పాలెం అంగన్వాడి సెంటర్‌లో సిడిపిఓ శర్మిష్ట సూచనల మేరకు కిశోరి వికాసం సమ్మర్ క్యాంప్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ సునీత హాజరైనారు ఈ కార్యక్రమంలో భాగంగా 11 నుండి 18 సంవత్సరం ల బాలికలకు ఐరన్ లోపం వల్ల వచ్చే అనీమియా సంకేతాలు మరియు లక్షణాలు మరియు అనుసరించాల్సిన నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి సూపర్వైజర్ సునీత,అంగన్వాడీ కార్యకర్త రాధ, ఆయా ప్రసన్న, ఆశా వరలక్ష్మి పాల్గొన్నారు.

కిషోర్ వికాసంపై అవగాహన

విశాలాంధ్ర- కలువాయి: కలువాయి మండలంలోని బద్దవోలు, బాలాజీ రావు పేట గ్రామాలలో కిషోరీ వికాసం అవగాహన కార్యక్రమంలో భాగంగా రక్త హీనతపై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కిషోర్ బాలికలు తీసుకోవలసిన పోషకాహారం పాలు,గుడ్లు వేరుశన చెక్కలు, ఆకుకూరలు క్యారెట్ వంటి, విటమిన్ పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. అలాగే రోజు ఐరన్ మాత్రలు కూడా తీసుకోవాలని రక్త శాతం తగ్గకుండా తగిన పలు జాగ్రత్తలు తీసుకొనవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ జీ సునంద, ఏఎన్ఎం పద్మ అంగన్వాడి కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రలలో రక్తహీనతపై అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని రాపూరు సెక్టార్ లోని పడమర వీధి అంగన్వా డీ కేంద్రంలో వేసవి సెలవుల కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా రక్తహీనతపై అవగాహన కల్పించ దం జరిగిందని రాపూరు సెక్టార్ సూపర్ వైజర్ రాధిక తెలియజేసా రు.అందులో భాగంగా సిడిపిఓ ప్రత్యక్ష పర్యవేక్షణలో సూపర్వైజర్ రాధిక అధ్వర్యాన జరిగిన కిశోరి వికాస్‌లో బాగంగా బాలి కలు తీసు కోవలసిన పోషకాహార ము, పాలు, గుడ్లు,వేరుశనగ ముద్ద లు, ఆకుకూరలు క్యారెట్ యాంటీ విటమిన్స్ పదార్థాలను తీసుకోవాలని అలాగే రోజు ఐరన్ మాత్రలు కూడా తీసుకో వాలని హిమోగ్లోబిన్ పర్సంటేజ్ తగ్గకుండా తగిన జాగ్రత్తలు తీసుకో వాలని తెలియజేసినారు ఈకార్యక్ర మంలో సిడిపిఓ సునంద సెక్టార్ సూపర్వైజర్ బి రాధిక, అంగన్వాడీ కార్యకర్త రమాదేవి అంగన్వాడీ హె ల్పర్లు మరియు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

జనశక్తి నగర్‌లో వేసవి ఉచిత శిక్షణా తరగతులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని జనశక్తి నగర్ లో విద్యార్థులలో మానసిక వికాసం సామాజిక అవగాహన శరీర దృఢత్వం తదితర విషయాలలో అవగాహన పెంపొందించి వారిని ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించేందుకు ఈ వేసవి శిక్షణ శిబిరాలు ఎంతో దోహదపడతాయని ఈ శిక్షణ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేస్తూ ఉచిత శిక్షణా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగకరంగా ఉండే విధంగా వారిలో ఉన్నటువంటి సృజనాత్మక వెలికి తీసి అందులో వారికి తర్ఫీదు ఇవ్వడమే ఈ శిక్షణ లక్షణం అని మొత్తం 31 రోజులు ఈ శిక్షణా కార్యక్రమాలు మే ఒకటో తేదీ నుంచి మే 31వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణకు హాజరైన విద్యార్థులు మాతృత్వం,మాతృ ప్రేమ, అమ్మ లాలన అనే అంశంపై వారికి మాతృ దినోత్సవం సందర్భంగా డ్రాయింగ్ పోటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో విద్యార్థులు 3 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వయసు వరకు ఉన్న విద్యార్థులు వేసిన బొమ్మలను ప్రదర్శనగా కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారు గీసిన ఆ బొమ్మలను వారి తల్లులకు బహుమతులుగా అందచేయడం జరిగిందని తెలిపారు ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు ఈ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం ర్యాలీ

విశాలాంధ్ర-కలువాయి : జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కలువాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో, స్థానిక పీహెచ్ సి నుండి, బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు , ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, డెంగ్యూ నివారణ కొరకు, దోమలు ప్రబలకుండా మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి పై మూతలు ఉంచాలని, దోమల కొట్టకుండా రక్షణ కొరకు దోమతెరలు వాడాలని, మొదలైన నివారణ మార్గాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రఘురామయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి బాలకొండయ్య, ల్యాబ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎంలు, ఆశాలు, పీహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ విజ్ఞానం పుస్తక ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస వేదిక శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాశాఖఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో గ్రంథాలయ విజ్ఞానం వ్యాస సంకలనం ఆవిష్కరణ నిర్వహించారు.జిల్లా సంయుక్త కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ పుస్తకం ఆవిష్కరించి తొలిప్రతి కేంద్ర గ్రంథాలయం కార్యదర్శి కె కుమారరాజుకు అంద చేశారు.పుస్తకం గురించి వివరిస్తూ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ టేకుమళ్ళ వెంకటప్పయ్య ఈ పుస్తకంలో గ్రంథాలయ చరిత్ర,అలనాటి గ్రంథాలయ ఉద్యమాలు,ఉద్యమాల్లో పాల్గొన్న ప్రముఖుల పరిచయాలు, గ్రంథాలయ చట్టం, ప్రజాగ్రంథాలయాల ఆవశ్యకత, పుస్తక పఠనం ప్రాధాన్యత తదితర అంశాలపై విలువైన వ్యాసాలు ఉన్నాయి అన్నారు.పునర్వికాస వేదిక గౌరవ సలహాదారు ప్రసిద్ధ అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ గ్రంథాలయాలు జ్ఞాన సౌధాలు,జాతి అభివృద్ధికి సోపానాలు, వాటిని పరిరక్షించు కోవలసిన భాధ్యత మన అందరిది అని తెలిపారు. అరసం నెల్లూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమకాలంలో గ్రంథాలయ ఉద్యమ పాత్ర చరిత్రాత్మకం అంటూ మరో పుద్యమంఇప్పుడు కావాలని ఆశించారు.పునర్వికాస వేదిక జిల్లా సభ్యులు ఐనకోట రవికుమార్, యర్రబత్తిన మునీంద్ర పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన ఇంటూరి

విశాలాంధ్ర- కందుకూరు: అనంతపురంలో శుక్రవారం తెలుగు దేశం పార్టీ యువ నాయకులు పరిటాల శ్రీరామ్ నివాసంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని సహచర శాసనసభ్యులతో కందు కూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావులు మర్యాదపూర్వకంగా కలిశారు.

నేడు మాలకొండకు బుర్రా

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలం లోని అయ్యవారిపల్లి పంచాయతీ మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానానికి శనివారం ఉదయం 8:30 నిమిషాలకు కందుకూరు నియోజకవర్గ వైసీపీ పార్టీ ఇంచార్జీ బుర్రా మధుసూదన్ యాదవ్ వస్తున్నట్లుకందుకూరు వైసీపీ పార్టీ కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కావున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్లు, జడ్పీటీసి లు, ఎంపిపిలు, వార్డు సభ్యులు, అనుబంధవిభాగాల నాయకులు, మండల వైసీపీ పార్టీ, నాయకులు కార్యకర్తలు అభిమానులు హాజరుకావాలన్నారు.

పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి



విశాలాంధ్ర-కావలి: రైతు నేత మాలకొండ రెడ్డి మెట్ట ప్రాంతాల్లో పండిస్తున్న పొగాకు పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కావలి రైతు సంఘాల సమైక్య కావలి డివిజన్ కన్వీనర్ మాలకొండ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరినారు ఈ ఏడాది 140 మిలియన్ల కిలోల పొగాకు పంట సాగు కు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిందని తెలిపారు కాని ఆరుగాలం కష్టపడి ఖర్చులు పెరిగి సాగుచేసిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర రావడంలేదని ఆవేదన చెందినారు కిలోకు 300 రూపాయలు ఇచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వం మరియు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ కృషి చేయాలని కోరుతున్నాం పొగాకు బోర్డు ప్రేక్షక పాత్ర వహించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆరుగాలం కష్టపడి మెట్ట పొలాల్లో పొగాకు పంటను పండించిన రైతులకు ఖర్చులు రాక ఇబ్బంది పడుతున్న పొగాకు రైతులను ఆదుకోవాలని కోరినారు ముఖ్యంగా విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించి పెడుతున్న పొగాకు రైతులపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పొగాకు రైతులను ఆదుకునే విధంగా పొగాకు బోర్డు ఆయా ప్రైవేటు కంపెనీల వాళ్ళతో చర్చించి కిలో 300 రూపాయలు గిట్టుబాటు ధర వచ్చే విధంగా కృషిచేసి పొగాకు రైతన్నల్ని ఆదుకోవాలని పార్లమెంట్ సభ్యులు ప్రత్యేకంగా కేంద్ర వాణిజ్య మంత్రులతో శాఖతో చర్చించి పొగాకు రైతులు ఆదుకోవాలని కోరినారు

పేదల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్‌లు: కాకర్ల

విశాలాంధ్ర-ఉదయగిరి: రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసిందని స్థానిక శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు శుక్రవారం మండల కేంద్రమైన బంగ్లా సెంటర్లో అన్న క్యాంటీన్ భవనంకు ఎమ్మెల్యే కాకర్ల పురోహితుల వేదమంత్రాల నడుమ భూమి పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేరు మీద ప్రభుత్వం అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసిందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సహకారంతో సుమారు 61 లక్షల రూపాయలతో అన్నా క్యాంటీన్ భవన నిర్మాణం చేస్తున్నామని తెలిపారు ఆగస్టు నెలలో పూర్తి చేస్తామన్నారు గతంలోని శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రెండు సంవత్సరాల నిరంతరాయంగా వింజమూరు పట్టణంలో అన్న క్యాంటీన్ సొంత నిధులతో ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రభుత్వం ద్వారా అన్న క్యాంటీన్ మంజూరైనందున, దీని ద్వారానే పేదలకి రుచికరమైన భోజనం అందిస్తామని తెలిపారు రెవెన్యూ కార్యాలయం ముందున్న ఈ ఖాళీ స్థలంలో అవసరమైన భవనాలను నిర్మించి ఈ ప్రాంతాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. స్థానికంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో అన్నా క్యాంటీన్లను పూర్తిగా నిర్వీర్యం చేశారని తెలిపారు. ఎమ్మెల్యే కాకర్లకు కు మహిళలు వారి వ్యక్తిగత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు, వనిపెంట సుబ్బారెడ్డి, జూపల్లి రాజారావు, గువ్వల కృష్ణారెడ్డి, గణపం సుదర్శన్ రెడ్డి, కోదూరు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, దొరస్వామి నాయుడు, కే శ్రీనివాసులు నాయుడు, కొండపల్లి వెంకటేశ్వరరావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కదిరి రంగారావు ,బిజెపి ఉపాధ్యక్షులు పి వెంకటనారాయణ రెడ్డి, మండల అధ్యక్షులు డేగ మధు యాదవ్, సర్పంచ్ నల్లగొండ రాయుడు,జనసేన మండల అధ్యక్షులు బండారు సత్యనారాయణ, వసంతరావు, దంతులూరు కిష్టయ్య, గంగ పట్ల హజరత్, దాట్ల రమణారెడ్డి కాంట్రాక్టర్ ధనంజయ్ నాయుడు ఉన్నారు.

వ్యవసాయ సర్వీస్ కనెక్షన్‌లను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేయాలి

దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు నూతన టెక్నికల్ డైరెక్టర్ కె.గురవయ్య శుక్రవారం నెల్లూరు జిల్లా అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్స్ వెంటనే మంజూరు చేయాలని మెటీరియల్ అంత సిద్ధంగా ఉందని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన వెంటనే పనులు చెప్పట్టాలని ఆదేశించారు. వినియోగదారులకు ఎట్టి పరిస్థితుల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా ను అందించాలని ఆదేశించారు. అప్రకటిత కరెంటు కోతలు ఎక్కడ లేవని తెలియచేశారు. అభివృద్ధి పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా ఆటంకం కలిగితే స్థానిక ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పి.యం.సూర్య ఘర్ఆర్టీఎస్ఎస్ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. క్రింది స్థాయి వరకు సూర్య ఘర్ పై ప్రజల్లో అవగాహనా కల్పించాలని తెలిపారు. పునరుత్పాదక విద్యుత్ ను ప్రోత్సహించాలని తెలిపారు.చాల మంది ఏఈ లు వర్క్ ఆర్డర్స్ లను వెంటనే క్లోజ్ చేయాలని తెలిపారు.సిబ్బంది వారికి నిర్దేశించిన హెడ్ క్వార్టర్స్ లో ఉండాలని మనం స్థానికంగా అక్కడ ఉంటేనే వినియోగదారులకు మంచి సేవలుఅందించాలని తెలిపారు. ముఖ్యంగా వినియోగదారుడు మీ ఆఫీస్ కు వచ్చిన పుడు వారికి రెస్పెక్ట్ ఇచ్చి వారిని కూర్చోబెట్టి వారి సమస్యను తెలుసుకోవాలని తెలిపారు. వినియోగదారునిని మీ ఆఫీస్ చుట్టూ పదే పదే తిప్పుకోవద్దని వారికి ఎన్ని రోజులలో పని చేస్తారో తెలుపాలని తెలియచేసారు. విద్యుత్ దీపాలు డే టైం లో వెలుగుతూ ఉండకూడదని విద్యుత్ స్తంభాలకు క్రీపర్స్ అల్లుకుని ఉండకూడదని ఈ రెండు విషయాలు రెండు నెలలలో పూర్తి చేయాలనీ రెండు నెలల తర్వాత నేను విజిట్ చేస్తానని ఎక్కడైనా క్రీపర్స్ కనిపిస్తే సంబంధిత అధికారిపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. క్షేత్రస్థాయిలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్ ఫెయిల్యూర్స్ ఎక్కువగా ఉన్నాయని ప్రతి ఒక్క అధికారి ట్రాన్స్ఫార్మర్ ఎందుకు కాలిపోతుందో తనిఖీ చేయాలని తెలిపారు.విద్యుత్ కు సంబంధించి ఏ సేవల కైన వినియోగదారులు వాట్సప్ నెంబర్ 9133331912 కు వాట్సప్ చేయవచ్చుని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వాట్సప్ గవర్నెన్స్ 9552300009 ను వినియోగదారులందరు ఉపయోగించుకోని విద్యుత్ సేవలను పొందవచ్చని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా ప్రతి అధికారి వారి జ్యూరీడిక్షన్ లో వినియోగదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ టెక్నికల్ కె. గురవయ్య , జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. విజయన్ , నోడల్ ఆఫీసర్ బాల చంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి, శ్రీధర్, రమేష్ చౌదరి, శ్రీనివాసులు, లక్ష్మీ నారాయణ, పరంధామయ్య, బెనర్జీ,తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మైనింగ్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి.వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మేరిగ మురళిధర్ కలెక్టర్ ఆనంద్ ని కలిసి జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్, ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మెమొరాండం అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి. ఇసుక, క్వార్ట్జ్,శిలికా, మైనింగ్ ను టిడిపి నేతలు యదేచ్చగా దోచుకోవడమే పరమావధిగా మారిందన్నారు. ఇలా తెలుగుదేశం పార్టీ విచ్చలవిడిగా అసాంఘిక శక్తులను పెంచి పోషించి నెల్లూరులో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలకు కారణమవుతుందన్నారు. ఇసుకను అక్రమంగా.. ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకోవడం పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తెలిపారు.వీటన్నిటిపై కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటారన్న నమ్మకం తమకు ఉందన్నారు .రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అక్రమాలపై.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.. పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు బనాయించిన సామాన్యుడి పక్షాన వైఎస్ఆర్సిపి నిలబడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.